# పాలెస్టిన్ లో యూనిటీ ప్రభుత్వ ఏర్పాటు పై మీడియా ప్రశ్నలకు విదేశీ ప్రవక్త సమాధానము

జూన్ 3, 2014

పాలెస్టిన్ లో యూనిటీ ప్రభుత్వ ఏర్పాటు పై మీడియా ప్రశ్నలకు సమాధానము గా, విదేశీ ప్రవక్త ఈ క్రింది జవాబు ఇచ్చారు:

2 జూన్ 2014 న ప్రధాన మంత్రి రామి హమదల్లాహ్ నేతృత్వములో ఏర్పడ్డ ఫతహ్ మరియు హమాస్ ల యూనిటీ ప్రభుత్వమును భారత్ సపోర్ట్ చేస్తుంది. స్థిరమైన పాలెస్టిన్ రాజ్యమునకు మూలమైన వెస్ట్ బాంక్ మరియు గాజా ల మధ్య సమన్వయానికి జరుగుతున్న కృషికి భారత్ ఇస్తున్న మద్దతుకు అనుగుణముగానే పైన చెప్పిన మద్దతు.

అదే సమయములో, ఇస్రాయెల్ తో కొనసాగుతున్న శాంతి ప్రక్రియ లో పాలెస్టిన్ ఒప్పుకున్న బాధ్యతలపై యూనిటీ ప్రభుత్వము యొక్క సంబద్ధతను కూడా భారత్ గమనించింది. ఇద్దరికీ ఆమోదమైన రాజకీయ పరిష్కారము కొరకు, ఇరు పక్షాల మధ్య నిర్మాణాత్మక మరియు వాస్తవిక ధోరణి లో చర్చలు త్వరలో మరల మొదలవుతాయని ఆశిస్తున్నాము.

పాలెస్టిన్ మరియు ఇస్రాయెల్ ల మధ్య శాంతియుతమైన మరియు సంధి చేయబడిన పరిష్కారము కుదిరి, దాని ఫలితముగా ఈస్ట్ జెరుసలెం రాజధానిగా సార్వభౌమిక, స్వతంత్ర, నిలబడగల మరియు సంఘటిత పాలెస్టిన్ రాజ్యము ఆవిర్భావాన్నీ, గుర్తించబడిన మరియు భద్రత కలిగిన సరిహద్దులలో, ఇస్రాయెల్ పక్కనే శాంతియుతముగా నివసించటాన్ని భారత్ ఎప్పుడూ సమర్థించింది.